టెండర్ వాహనానికి దరఖాస్తుల స్వీకరణ

ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్

మాట్లాడుతున్న ఏరియా జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, జూలై 13: ఇల్లెందు ఏరియాలోని జేకే 5 ఓసీలో అద్దె వాహన నిర్వహణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీఎం కార్యాలయంలో మాట్లాడారు. ఏరియా ఆసుపత్రిలో ఒక అంబులెన్స్ కోసం టెండర్ ఉందని, ఆగస్టు 4 సాయంత్రం 4:30 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత ఓసీ ప్రభావిత ప్రాంతవాసులు, భూనిర్వాసితులు, రెండో ప్రాధాన్యత మాజీ కార్మికుల నిరుద్యోగుల పిల్లలు, మూడో ప్రాధాన్యత ఓసీ ప్రాంత నిరుద్యోగులకు ఇస్తామన్నారు. దరఖాస్తుదారులు ఆధారాలు, ధృవపత్రాలు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం సింగరేణి, జూలై 13 : సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి ఉద్యోగుల సతీమణులు, పిల్లలు, పరిసర ప్రాంత నిరుద్యోగ మహిళలకు నిర్వహించే వివిధ వృత్తి శిక్షణా కోర్సుల కోసం, శిక్షకులు దరఖాస్తులు చేసుకోవాలని జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి శిక్షణా కోర్సులైన టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం, ప్రీ ప్రైమరీ టీచర్ కోచింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో మూడునెలల కాలపరిమితి కోసం శిక్షణ ఇచ్చేందుకు అనుభవం, అర్హత ఉన్న శిక్షకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు సంబంధిత సర్టిఫికెట్లు, ఆధార్ జిరాక్సు, ఫొటోలతో సింగరేణి హెడ్డాఫీస్‌లోని కమ్యూనికేషన్ సెల్‌లో ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తులు అందజేయాలని కోరారు.

గానోడెర్మా నివారణకు చర్యలు చేపట్టండి

ఆయిల్‌ఫెడ్ కన్సల్టెంట్ రాజశేఖర్‌రెడ్డి

దమ్మపేట, జూలై 13: గానోడెర్మా నివారణకు రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కన్సల్టెంట్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నమస్తే తెలంగాణ పత్రికలో ప్రచురితమైన కథనంపై శనివారం ఆయన స్పందించారు. పామాయిల్ చెట్టు మొదట్లో పుట్టగొడుగుల కనబడడమే తెగులు సోకిన లక్షణం అని, గానోడెర్మా నివారణకు 1.5 టన్నుల బాగా చీకిన పశువుల ఎరువుకు ట్రైకోడెర్మా విరిడి, ట్రైకోడెర్మా హెరి జెనియమ్, వ్యామ్ 2 కేజీ, మెటారిజియమ్ 2 కేజీ, ఎన్‌పికే 3 కేజీలు కలిపి ప్రతి చెట్టుకు 20-25 కేజీలు వేసుకోవాలి. తెగులు సోకిన చెట్టును వేళ్లతో సహా తొలగించి తోట నుంచి దూరంగా తీసుకెళ్లి కాల్చివేయాలని తెలిపారు.

ములకనూరు సొసైటీని సందర్శించిన పాల్వంచ సభ్యులు

పాల ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించిన పాల్వంచ సొసైటీ సభ్యులు

పాల్వంచ రూరల్, జూలై 13 : ములకనూరు సహకార సంఘాన్ని ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. హన్మకొండ జిల్లా ములకనూరు సొసైటీని పాలక వర్గ సభ్యులతో గురువారం సందర్శించారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములకనూరు సొసైటీ అభివృద్ధిని సభ్యులకు వివరించారు. ములకనూరును సందర్శించిన వారిలో కోఆపరేటివ్ ట్రైనర్ రాజయ్య, వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కనగాల నారాయణ, పాపారావు, జనార్దన్, వెంకటేశ్వరావు, కిషన్, మధుసూదన్‌రావు, సువర్ణ, వెంకటరమణ, సీఈవో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గాంధీనగర్‌లో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మధు, సిబ్బంది

కరకగూడెం, జూలై 13: ప్రజలు విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతతో పాటు అవగాహన కలిగి ఉండాలని కరకగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి అన్నారు. మండల పరిధిలోని గాంధీనగర్‌లో శనివారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వర పీడితులను గుర్తించి వారికి మందులు అందజేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ నిల్వ ఉన్న నీటిని తొలగించారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్టీల సమగ్రాభివృద్ధికి అధికారులు కృషిచేయాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్

మాట్లాడుతున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్, పక్కన కలెక్టర్, ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 13 (నమస్తే తెలంగాణ) : షెడ్యూల్డ్ తెగల సాంఘిక, ఆర్థిక సమగ్రాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. శనివారం ఐడీవోసీ సమావేశ మందిరంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి ఎస్పీ రోహిత్‌రాజు, అధికారులతో సమీక్షించారు. ముందుగా జిల్లాలో షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చేపడుతున్న పనుల గురించి కలెక్టర్ ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి సక్రమంగా అందేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో డేవిడ్‌రాజు, ఎస్ఈ ఎన్‌పీడీసీఎల్ బికం సింగ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, డీడీ మణెమ్మ, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, సీపీవో శ్రీనివాసరావు, ఆర్డీవో మధు, సంక్షేమాధికారి అనసూయ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా పాల్గొన్నారు.

గిరిజనులకు అధిక ప్రాధాన్యతనివ్వాలి

పాల్వంచ, జూలై 13: ఏజెన్సీ ఏరియాలో ప్రభుత్వం, ప్రైవేట్‌రంగాల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు తప్పనిసరిగా గిరిజనులై ఉండాలని, సంస్థ యజమానులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ అన్నారు. శనివారం నవభారత్, కేటీపీఎస్ ప్లాంట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నవభారత్, కేటీపీఎస్ సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల సమస్యల గురించి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేటీపీఎస్‌లో పనిచేసే సిబ్బంది తెలంగాణ వారై ఉండి అందులోను ఎక్కువశాతం గిరిజనులకే అవకాశం ఇవ్వాలని, వారు పనిచేసే చోట తప్పనిసరిగా యాజమాన్యం సక్రమంగా వేతనాలు, వారికి అనేక సదుపాయాలు కల్పించాలని, చిన్నాపెద్దా తేడా లేకుండా అన్ని క్యాడర్ వాళ్లకు సమానంగా సదుపాయాలు కల్పించాలని అన్నారు. సమావేశంలో ట్రైకార్ జీఎం శంకర్ రావు, నవభారత్ సీఎండీ శరత్‌బాబు, జీఎం రాజేశ్వరరావు, కేటీపీఎస్‌సీఈ ప్రభాకర్‌రావు, శ్రీనివాసరావు, ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ వివేక్ పాల్గొన్నారు.

రామాలయంలో స్వర నృత్య నీరాజనం

నృత్యం చేస్తున్న చిన్నారి

భద్రాచలం, జూలై 13: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి ఆలయం ప్రాంగణంలోని చిత్రకూట మండపంలో శ్రీ రాగరమ్య సోషల్ యాక్టివిటీస్ వారి ఆధ్వర్యంలో చిన్నారులతో స్వర నృత్య నీరాజనం నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. పట్టణ ప్రజలకు ఈ స్వర నృత్యనీరాజనం ఆహ్లాదాన్ని పంచింది.

స్నేఫర్ డాగ్‌తో తనిఖీలు

బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

భద్రాచలం, జూలై 13: ఇటీవల పట్టణంలో గంజాయి అక్రమ రవాణా అధికంగా జరుగుతుండడంతో అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్నేఫర్ డాగ్‌కు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు శనివారం పట్టణంలోని పలు దుకాణాలు, బస్టాండ్ ఆవరణలోని ప్రయాణీకుల బ్యాగులను డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు.

జనరల్ మజ్దూర్లకు సర్ఫేస్ జనరల్ మజ్దూర్లుగా అవకాశం

రామవరం, జూలై 13 : మణుగూరులో ఖాళీగా ఉన్న సర్ఫేస్ పోస్టులకు ఆసక్తి ఉన్న వివిధ ఏరియాల్లోని సీనియర్ జనరల్ మజ్దూర్లు దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి యాజమాన్యం సూచించింది. ఈ మేరకు శనివారం జీఎం పర్సనల్ దీక్షితులు అన్ని ఏరియాలకు సర్క్యూలర్ జారీ చేశారు. తాము పనిచేస్తున్న ప్రాంతాల విభాగాధిపతుల ద్వారా దరఖాస్తులను పంపాలని, పూర్తి సీనియార్టీ ఆధారంగా బదిలీ ఉంటుందని తెలిపారు. ఈ నెల 27వ తేదీ లోగా దరఖాస్తులను పంపించాలని ఆదేశించారు.

పింఛన్ రికవరీ దుర్మార్గపు చర్య

నోటీసులు వెనక్కి తీసుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం అర్బన్, జూలై 13 : దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న లబ్ధిదారుల నుంచి సొమ్మును వెనక్కు రాబట్టే వింత చేష్టలు మొదలుపెట్టిందని, పండు ముసలోళ్లకు ఇచ్చిన పింఛన్ పైసలు తిరిగి రికవరీ చేయాలనుకోవడం దుర్మార్గపు చర్య అని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో 42 మందికి ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం వృద్ధులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులకు ఆసరా పింఛన్లు రూ.2016, దివ్యాంగులకు రూ.4116 ఆర్థిక సాయం అందించిందని గుర్తుచేశారు. మాయమాటలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారుల నుంచి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపమని నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. పేదల మీద ఇటువంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలని హితువు పలికారు. కేసీఆర్ ప్రభుత్వంలో అర్హులుగా ఉన్నవారిని నేడు రేవంత్ పాలనలో అనర్హులుగా తేల్చడం విడ్డూరంగా ఉందన్నారు. నోటీసు ఇచ్చిన ఏడు రోజుల్లో పింఛన్ మొత్తం తిరిగి చెల్లించకపోతే చర్యలు తీసుకుంటామనడం కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం పింఛన్ల రికవరీపై పునరాలోచన చేసి పంపిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భద్రాచలం ముదిరాజ్ సంఘ నాయకులు

భద్రాచలం, జూలై 13: తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊదర వెంకటస్వామి ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని తాతగుడి సెంటర్‌లో ముదిరాజ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన వారు మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి 27 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. జీవో 15 ప్రకారం ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్ఎల్‌సీ11/10/2022 ఈ సమస్యలను రాష్ట్ర బీసీ కమిషనర్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున తెలంగాణ బీసీ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు అక్కల శ్రీనివాస్, రాగం నిర్మలానందం, పాండవుల చిన్నారావు, చుక్కా మాధవరావు, సాయిబోయిన శ్రీనివాస్, రాజశేఖర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పునఃశ్చరణ శిక్షణా తరగతులు

బహుమతులు అందజేస్తున్న ఎండీ జాకీర్ హుస్సేన్

కొత్తగూడెం సింగరేణి, జూలై 13: ఎస్అండ్‌పీసీ ట్రైనింగ్ సెంటర్ కార్పొరేట్‌లో 77వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డుల పునఃశ్చరణ శిక్షణా తరగతులు ముగిశాయి. శనివారం జరిగిన కార్యక్రమంలో ట్రైనింగ్ అధికారి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ 2006 నుంచి కొత్తగూడెం ప్రధాన కేంద్రంగా ఎస్ అండ్‌పీసీ ట్రైనింగ్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండువారాల కాలంలో ఫిజికల్ ట్రైనింగ్, డ్రిల్, సెక్యూరిటీ ఆపరేషన్స్, ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్, కంపెనీ చట్టాలు, న్యాయాలు అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

నిత్యకల్యాణం జరుపుతున్న అర్చకుడు

భద్రాచలం, జూలై 13: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో శనివారం అర్చకులు అంతరాలయంలోని మూలవరులకు స్వర్ణ తులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాకార మండపంలో స్వామి వారికి కల్యాణం సంప్రదాయబద్ధంగా జరిపారు. కల్యాణంలో పాల్గొన్న వారికి స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

రామయ్యను దర్శించుకున్న జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు


రామయ్య సన్నిధిలో జాటోత్ హుస్సేన్ నాయక్

భద్రాచలం, జూలై 13: భద్రాచలం సీ తారామచంద్రస్వామివారిని శనివారం జాతీ య ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యు డు జాటోత్ హుస్సేన్‌నాయక్ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, ఆర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

రామయ్య సేవలో ఏపీ విశ్రాంత చీఫ్ సెక్రెటరీ

రామయ్య సన్నిధిలో ఐవీఆర్ కృష్ణారావు

భద్రాచలం, జూలై 13: భద్రాద్రి రామయ్యను శనివారం ఏపీ విశ్రాంత చీఫ్ సెక్రెటరీ ఐవీఆర్ కృష్ణారావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని ధృవమూర్తుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు లక్ష్మీతాయారమ్మ వారి ఆలయంలో వేదాశీర్వచనం చేసి, స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. ఆయన వెంట దేవస్థానం ఈఈ రవీందర్ రాజు, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

అన్నపురెడ్డి పల్లి, జూలై 13: మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారి కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

చంద్రుగొండ ఎస్సైగా స్వప్న

చంద్రుగొండ, జూలై 13: ఎస్సైల బదిలీల్లో భాగంగా చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి బదిలీపై జిల్లా కేంద్రానికి వెళ్లాడు. పాల్వంచలో పనిచేస్తున్న గంజి స్వప్న ఎస్‌హెచ్‌వోగా ఇక్కడకు వచ్చారు. వివాదరహితునిగా ఎస్సై రవి విధులు నిర్వహించాడనే పేరు తెచ్చుకున్నాడు.

జూలూరుపాడు ఎస్సైగా రాణాప్రతాప్

జూలూరుపాడు, జూలై 13 : జూలూరుపాడు ఎస్సైగా బానోత్ రాణాప్రతాప్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై జీవన్ రాజు సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో వీఆర్‌లో ఉన్న రాణాప్రతాప్ బదిలీపై రాగా సెలవుపై వెళ్లిన ఎస్సైను వీఆర్‌కు ఉన్నతాధికారులు బదిలీ చేశారు.

హైకోర్టు న్యాయవాదిగా పాల్వంచవాసి

ఈదునూరి వెంకటరెడ్డి

పాల్వంచ, జూలై 13 : పాల్వంచ పట్టణానికి చెందిన ఈదునూరి వెంకటరెడ్డి హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా శుక్రవారం రాత్రి ప్రభుత్వం నియమించింది. వెంకటరెడ్డి తండ్రి మోహన్ రావు కేటీపీఎస్‌లో ఇంజినీర్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. పాల్వంచకు చెందిన పరుచూరి వెంకటేశ్వరరావు, రావి నాగార్జున్ తదితరులు వెంకటరెడ్డికి అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఇల్లెందు రూరల్, జూలై 13: ఇల్లెందు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేసేందుకు ఉదయం 8నుంచి 12 గంటల వరకు సుభాష్ నగర్, ఆర్అండ్ఆర్ కాలనీ, కళాంజలి థియేటర్, బుగ్గవాగు బ్రిడ్జీ, సుదిమళ్ళ, పూబెల్లి, బొజ్జాయిగూడెం, రాఘబోయినగూడెం, రోంపేడు, మొండితోగు, మిట్టపల్లి, పూసపల్లి ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ రాము శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రెయిన్ కోట్లు, పాస్‌బుక్‌లు అందించాలి

ఎస్ఓటూ జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఇఫ్టూ నాయకులు

మణుగూరు టౌన్, జూలై 13: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రెయిన్‌కోట్లు, మెడికల్ అటెండెన్స్ పుస్తకాలు అందించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఇఫ్టూ) ఆధ్వర్యంలో శనివారం ఏరియా ఎస్ఓటూ జీఎం శ్యాంసుందర్, ఏటీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. కోరారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు కొంతమందికి రెయిన్‌కోట్లు అందలేదని వారికి కూడా రెయిన్‌కోట్లతో పాటు కొంతమందికి సింగరేణి ఉచిత వైద్యపుస్తకాలు అందలేదని వారికి అందించాలని కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు గురుమూర్తి, షేక్ రజబ్ అలీ, సాంబయ్య, ఉప్పల శివరామ కృష్ణ తదితరులు ఉన్నారు.

కొత్వాలకు సన్మానం

కొత్వాలను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

పాల్వంచ, జూలై 13 : తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును పాల్వంచ కేటీపీఎస్ రీజియన్ బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం సన్మానించారు. పాత పాల్వంచలోని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రవీందర్, రమాకాంత్, వెంకటేశ్వర్లు, వినోద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా పత్తిసాగు

చంద్రుగొండ, జూలై 13: మండలంలో పత్తి సాగు ఈ సంవత్సరం ఆశాజనకంగా ఉంది. మండలంలో సుమారు 6 వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారు. గానుగపాడు, తిప్పనపల్లి, తుంగారం, రేపల్లెవాడ, పోకలగూడెం, గుర్రంగూడెం, బెండాలపాడు, చంద్రుగొండ, రావికంపాడు గ్రామాల్లో పత్తిని రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది రైతులు అధికంగా రెండు వేల ఎకరాల్లో అదనంగా సా గు చేస్తున్నారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలంగా ఉండడం, వానలు కురుస్తుండడంతో దిగుబడి వస్తుందని రైతులు ఆశాజనకంగా ఉన్నారు.

నేడు రాధక్క సంతాప సభ

టేకులపల్లి, జూలై 13: గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరి రాధక్క సంతాప సభను ఆదివారం వరంగల్‌లో నిర్వహించనున్నట్లు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు భూక్యా హర్జ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని బద్దుతండా గ్రామంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోముల భానుచందర్, భూక్యా నర్సింగ్, ధారావత్ ఈర్య, శంకర్, బోడ లింబా, భీముడు, హర్యి, లక్ష్మణ్, కిషన్ పాల్గొన్నారు.

ఆగస్టు 9న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ

టేకులపల్లి, జూలై 13: ఆగస్టు 9న జరిగే సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర నాయకుడు భూక్యా రవిరాథోడ్‌నాయక్ పలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర మహాసభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. బానోత్ నాగరాజు, గణేష్, హరికిషన్, దళ్‌సింగ్, వాసునాయక్, పరశురాం పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఇంట్లో చోరీ.. బంగారం, నగదు అపహరణ

దొంగతనం వివరాలు సేకరిస్తున్న పోలీసులు

అశ్వారావుపేట టౌన్, జూలై 13: ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు బంగారం, నగదును అపహరించుకుపోయిన ఘటన శనివారం పట్టణంలోని శివయ్యగారి బజార్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తిరుమల శెట్టి గోపాలకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల క్రితం పెద్దతిరుపతి వెళ్లారు. శనివారం ఇంటి పనిమనిషి ఇంటి ఆవరణ శుభ్రం చేసేందుకు రాగా ఇంటి వెనుక తలుపులు తీసి ఉండడంతో చుట్టుపక్కల వారికి, యజమానులకు ఫోన్ ద్వారా సమాచారం అందించింది. యజమాని గోపాలకృష్ణ ఇంటికి చేరుకుని పరిశీలించగా బీరువాలో ఉన్న రెండు చైన్‌లు, చెవిదిద్దులు, బంగారపు గాజు, రెండు వెండి గిన్నెలు ఎత్తుకెళ్ళారని వాపోయారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు. కొత్తగూడెం క్లూస్‌టీమ్ వచ్చి వేలిముద్రలు సేకరించారు.

ఇసుక లారీ సీజ్

లక్ష్మీదేవిపల్లి, జూలై 13 : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని అటవీ అధికారులు సీజ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి ఫారెస్టు అధికారులు ఇల్లెందు క్రాస్‌రోడ్ సమీపంలో తనిఖీలు చేస్తుండగా ఇసుక లారీని పట్టుకొని సెంట్రల్ పార్కుకు తరలించారు. పాల్వంచలోని పెద్దమ్మతల్లి టెంపుల్ సమీపంలో ఉంటున్న లక్ష్మణ్‌కు చెందిన లారీగా అధికారులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేంజ్ ఆఫీసర్ సురేష్ తెలిపారు.

రంగంలోకి పోలీస్ జాగిలాలు

గంజాయి రవాణాకు చెక్ పెట్టేందుకు స్పెషల్ డ్రైవ్

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ జాగిలాలు

కొత్తగూడెం క్రైం, జూలై 13 : గంజాయి మత్తు వదిలించేందుకు జిల్లాలో రంగంలోకి దిగిన పోలీస్ జాగిలాలు శనివారం పాన్‌షాపులు, బస్టాండులు, రైల్వేస్టేషన్‌ల్లో తనిఖీలు నిర్వహించాయి. గంజాయి నిర్మూలనలో భాగంగా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందించిన రెండు పోలీస్ జాగిలాలు జిల్లా వ్యాప్తంగా బస్టాండులు, రైల్వేస్టేషన్లు, వ్యాపార సముదాయాల్లో నిత్యం తనిఖీలు చేస్తాయని ఎస్పీ తెలిపారు. జిల్లా డాగ్ స్క్వాడ్‌లోని పోలీస్ జాగిలాలైన రీనా, గ్రేసీలు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందాయి. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను కనిపెట్టడంలో ఈ రెండు జాగిలాలు సమర్థవంతంగా పని చేస్తున్నాయని వివరించారు. గంజాయిని ఎవరైనా రవాణా చేస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నేడు అన్నదానం

కొత్తగూడెం టౌన్, జూలై 13 : నియోజకవర్గంలోని సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ వారాహి అమ్మ వారి నవరాత్రుల ఉత్సవాలు ఆదివారంతో ముగుస్తాయి. ఈ నెల 6 నుంచి 14వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.